క్లుప్తంగా...

ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీవారి కల్యాణోత్సవం, హనుమత్‌సేవ (రథోత్సవము) ఘనంగా జరిగాయి. కల్యాణమహోత్సవాన్ని ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు నిర్వహించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేపట్టండి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: ఆర్‌కే నగర్ బందరు పోచమ్మ దేవాలయం వీధిలో చేపట్టిన యూజీడీ, సీసీ రోడ్డు నిర్మాణంలో కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులకు సూచించారు. ఆదివారం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ దీపక్, విజ రమేష్ పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు మైనంపల్లి పరామర్శ



మల్కాజిగిరి: రోడ్డు ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లను జరుగుతున్న చికిత్స గురించి తెలుసుకున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



బోడుప్పల్: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. భీంరెడ్డినగర్ కాలనీ యువకులకు ఆయన ఆదివారం క్రికెట్ కిట్స్ పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం యువతీ యువకులను క్రీడల్లో రాణించేందుకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందన్నారు.

టూల్‌రూమ్ ప్రారంభం



ఎమ్మెల్యేను సన్మానించిన కాలనీవాసులు

ఆల్వాల్:వెంకటాపురం డివిజన్ రామచంద్రయ్య కాలనీలో రూ 13 లక్షలతో నిర్మించిన టూల్‌రూమ్‌ను స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో అనిల్ కిషోర్, సత్యనారాయణగౌడ్, రమ,కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆడప భరణి శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

పంచాయతీ కార్మికులకు ఉచిత బీమా

మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని 4,779 మందికి ప్రయోజనం



సాక్షి, మేడ్చల్ జిల్లా: పల్లె ప్రగతిని అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం ఆతర్వాత ప్రతి పంచాయతీకి ఒక ట్రాక్టరు అందజేసింది. అవసరమైన పారిశుద్ధ్య కార్మికుల నియమించుకోవాలని సూచించింది. పంచాయతీల్లో జనాభాను బట్టి మార్గదర్శకాలకు అనుగుణంగా కార్మికుల నియామక ప్రక్రియ చేపట్టాయి. పాలకవర్గాలు, కార్మికులను నియమించుకుని వారికి నెల రూ.8,500 వరకు వేతనాలు అందజేస్తున్నారు. కేవలం వేతనం తప్ప ఇతర సామాజిక భద్రత లేకపోవటం వల్ల పంచాయతీ కార్మికుల్లో ఆందోళన ఉండేది. వివిధ కారణాల వల్ల మరణిస్తే కనీసం బీమా సౌకర్యం కూడా లేని పరిస్థితి. మరీ ముఖ్యంగా రోజువారీగా గ్రామాల్లో మురుగు కాల్వలు శుభ్రం చేయటం, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఇతరత్రా పారిశుద్ధ్య పనుల కారణంగా వీరు అనారోగ్యం పాలైన సందర్భాలున్నాయి. చికిత్సల పరంగా వీరికి సహకారం అందే పరిస్థితి లేదు. ఈక్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి పంచాయతీ కార్మికుడికి ఉచితంగా ప్రభుత్వమే బీమా చేయాలని నిర్ణయించి ఆ దిశగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల నగర శివారు మేడ్చల్–మల్కాజిగిరి,రంగారెడ్డి జిల్లాలలో 4,779 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది.అలాగే,శివారు జిల్లాలలోని మొత్తంగా ఉన్న 619 గ్రామ పంచాయతీలపై ఏటా రూ.6.50 కోట్ల వరకు అదనపు భారం పడనున్నట్లు తెలుస్తోంది.

పంచాయతీ నుంచే ప్రీమియం...

రైతు బీమా పథకంలో పట్టాదారు అయిన రైతు మరణిస్తే మరణం ఎలాంటిదైనా రూ.5 లక్షల బీమా సొమ్ము అందుతోంది. అలాగే, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కూడా ఇదే విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పథకం కింద నమోదైన పంచాయతీ కార్మికుడు మరణిస్తే వారి నామినీకి లేదా కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందనుంది. బీమా ప్రీమియం సొమ్ము పంచాయతీ నిధుల నుంచే చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల బీమా ప్రీమియం సొమ్ము చెల్లించేలా తక్షణం చర్యలు చేపట్టాలని డీపీవోలకు ఆదేశాలు జారీ చేసింది. ఇక పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మరణిస్తే గతంలో అంత్యక్రియల కోసం రూ.5 వేలు ప్రభుత్వం ఇచ్చేది.. దాన్ని ఇప్పుడు రూ.10 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది కూడా గ్రామ పంచాయతీ నిధుల నుంచే ఇవ్వాల్సి ఉంటుంది.

మార్గదర్శకాలు రాగానే...

ప్రభుత్వం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల బీమాపై నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మార్గదర్శకాలు రాగానే అమలు చేస్తాం. పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణే కీలకం ... అనునిత్యం ప్రజలకు సేవలందించే పారిశుద్ధ్య కార్మికులకు మేలు జరగుతుందని భావిస్తున్నాం.

– రమణమూర్తి , జిల్లా పంచాయతీ అధికారి,మేడ్చల్–మల్కాజగిరి

మొక్కలు పెంచడం అందరి బాధ్యత



మొక్కలను నాటుతున్న ఐలా చైర్మన్ మహిపాల్‌రెడ్డి

మల్లాపూర్: పర్యావరణ పరిరక్షణపై ప్రజలందరూ తగిన అవగాహనను పెంచుకోవాలని నాచారం ఐలా చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. నాచారం పారిశ్రామిక వాడలో స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన కార్య క్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పారిశ్రామిక వాడలో దాదాపు 3 వేల మొక్కలను నాటారు. అనంతరం ఐలా చైర్మన్ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాటి మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఐలా కమిషనర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి బాలరాజ్, వైస్ చైర్మన్ తల్లాడ వెంకన్న, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి సర్దార్ ఖాన్, మేనేజింగ్ కమిటి సభ్యులు చక్రధర్, శ్రీరీషా, తిరుపతిరెడ్డి, పారిశ్రామిక వేత్తలు రామేశ్వర్‌రెడ్డి, డికె.జెన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం : బేతి సుభాష్‌రెడ్డి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: రక్తదానం మహాదానమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఈసీఐఎల్‌లోని సోలీస్ ఆసుపత్రి 6వ వార్షికోత్సవం, ఆసుపత్రి చైర్మన్ నందనపాటి రాము పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణాప్రాయస్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడటమేనన్నారు.కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జాతీయ నాయకులు రాఘవులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విద్యాశాఖ సన్నద్ధం

గ్రేటర్ సహా శివారు జిల్లాల్లో 632 టీచర్ పోస్టులు ఖాళీ



సాక్షి, మేడ్చల్ జిల్లా : డీఎడ్, బీఎడ్ పూర్తి చేయడంతోపాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణులైన వారు ఏళ్లుగా ఎదురుచూస్తున్న టీఆర్టీ (టీచర్స్‌రిక్రూట్‌మెంట్ టెస్ట్)పై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటన చేయడంతో ఉద్యోగార్థుల్లో ఆశలు చిగురించాయి. దీనికి సంబంధించిన జీవో కూడా ఆర్థికశాఖ జారీ చేయడంతో మరింత స్పష్టత వచ్చింది.

ఆరేళ్ల నిరీక్షణకు తెర..

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 2017లో టీఆర్టీ నిర్వహించారు. ఆ తర్వాత నియామకాలు చేపట్టకపోవడంతో అభ్యర్థుల్లో నిరుత్సాహం నెలకొంది. గతేడాది ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. ఆ ప్రక్రియ అనంతరం నియామకాలు చేపడతారని భావించారు. అయితే..కోర్టు కేసుతో నిలిచిపోవటం, నియామకాలకు అడ్డంకిగా మారిందని పేర్కొనటంతో ఆశలు ఆవిరయ్యాయి. కోర్టులో బదిలీల కేసు వాయిదా పడుతుండటం, ఎన్నికలు సమీపిస్తుండటంతో విశ్వాసం సన్నగిల్లింది. టెట్ ప్రకటన ఇచ్చినప్పటికీ ఎన్నికల ముందు టీఆర్టీ వేయరని అనుకున్నారు. కానీ మంత్రి ప్రకటనతో హర్షం వ్యక్తమవుతోంది.

గ్రేటర్‌సహా శివారుల్లో ఉపాధ్యాయ ఖాళీలు 632

గ్రేటర్‌తోసహా శివారు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ఆయా విద్యాశాఖ కసరత్తు చేస్తున్నాయి. అందులో భాగంగా హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల వివరాలను విద్యాశాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్‌తోసహా శివారు జిల్లాల్లో మొత్తంగా ఉపాధ్యాయ పోస్టులు 632 ఖాళీగా ఉండగా, ఇందులో స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు 189, ఎస్‌జీటీ పోస్టులు 325, భాషాపండితుల పోస్టులు 89, పీఈటీల పోస్టులు 29 ఉన్నాయి. జిల్లాల వారిగా ఇలా ఉన్నాయి. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 25,ఎస్‌జీటీలు 45, భాషా పండితులుడు, పీఈటీలు ఒకటి ఖాళీగా ఉండగా, రంగారెడ్డి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 48,ఎస్‌జీటీ 117, భాషా పండితులు 25, పీఈటీలు ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే, హైదరాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు 116, ఎస్‌జీటీలు 163, భాషాపండితులు 57, పీఈటీలు 22, పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా



ఉప్పల్: ఓటరు నమోదుకు ప్రభుత్వం ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డిస్ట్రిక్ ఎన్నికల అధికారి విజేందర్ రెడ్డి సూచించారు. పలు ధపాలుగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లో నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆయన పోలింగ్ స్టేషన్లను ఏర్పాట్లు, ఎన్నికల ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, డిప్యూటి తహసీల్దార్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



బోడుప్పల్: నేషనల్ ఆయుష్ మిషన్, ఆయుష్ గ్రామ్‌లో భాగంగా ఆదివారం చెంగిచర్ల 2వ డివిజన్‌లో జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు అదనపు సంచాలకులు, జెఎస్‌పీఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఈ ఉచిత క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్లు పి. అనిల్‌కుమార్, డి.వి. పూజిత, కైలాస్, మెహరాజ్, మౌనిక, యాకేష్, కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

వార్డు కార్యాలయం నిర్మాణ పనుల పరిశీలన

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ.78 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వార్డు కార్యాలయం పనులను ఆదివారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హనుమాన్‌నగర్ కమ్యూనిటీ హాల్, అంబేడ్కర్ యువజన సంఘం భవనం పనులను కుడా త్వరలొనే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నేత సాయిజెన్‌శేఖర్ తది తరులు ఉన్నారు.



వార్డు కార్యాలయం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం



మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. హరిత హారంలో భాగంగా 7వ డివిజన్‌లో ఆదివారం చేపట్టిన ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలు తీసుకుందామన్నారు. అలాగే 3వ డివిజన్ వెంకట సాయినగర్ కాలనీ రూ 16లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి, మోదుగు లావణ్య శేఖర్‌రెడ్డి, కొత్త చందర్‌గౌడ్, సీసా వెంకటేశ్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనతో సమానత్వం



మల్లాపూర్: కులనిర్మూలన జరగకపోతే స్వేచ్ఛ, సమానత్వం, సమ న్యాయం లభించదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం నాచారానికి చెందిన దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ మందకృష్ణతో బేటి అయ్యారు. ఏబీసీడీ వర్గీకరణ, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపై చర్చించారు. కార్యక్రమంలో దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ ఉప్పల్ ఇన్‌చార్జి సయ్యద్ మజీద్, పల్లెపాండు, నాగరాజు తదితరులు ఉన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి


కుషాయిగూడ: ఒక్కసారి అవకాశమివ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా నా కుటుంబ సభ్యులేనన్నారు. ఓ బిడ్డగా నన్ను ఆశీర్వదించి నా గెలుపు కోసం కృషి చేయండి. ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం వచ్చింది ఉప్పల్ అభివృద్ధితో పాటుగా మీ జీవితాల్లో మార్పు కోసం నన్ను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక వితరణ



రామంతాపూర్ : శ్రీ రమణపురంలో వెలసిన స్వయంభూ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఆదివారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు రూ.20 వేల ఆర్థిక వితరణ చేశారు ఆలయ కమిటీసభ్యులతో పాటు టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ ఏర్పాటు



రామంతాపూర్ : మున్నూరు కాపు కార్పొరేషన్ సాధనలో భాగంగా ఆదివారం రాష్ట్రంలోని వివిధ మున్నూరు కాపు సంఘాలసమావేశం రామంతాపూర్ సంఘభవన్‌లో జరిగింది. ఈసందర్భంగా రాష్ట్రంలోని వివిధ మున్నూరు కాపుసంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీఏర్పాటుచేశారు. చైర్మన్‌గా ఎడ్ల రవి పటేల్ , వైస్‌చైర్మన్‌గా బండి సంజీవ్ పటేల్ ఎన్నికయ్యారు.

ప్రజలకు వాస్తవాలు తెలియజేయండి



మల్కాజిగిరి: ప్రజాసంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిన ప్రయోజనాలను తెలియజేయాలని మహారాష్ట్ర ఎమ్మెల్యే అశోక్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పిలుపు నిచ్చారు.పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలుకు నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆర్.కె.శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ సదానంద్‌గౌడ్, కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, సునీతా యాదవ్ పాల్గొన్నారు.

చంద్రయాన్ శాస్త్రవేత్తల కృషి అమోఘం



ఆల్వాల్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీ



ఆనంద్‌బాగ్‌లో శాస్త్రవేత్తల అభినందన కార్యక్రమం

ఆల్వాల్/మల్కాజిగిరి:చంద్రయాన్3 విజయవంతం కావడానికి కృషి చేసిన శాస్త్రవేత్తల కృషి చరిత్రలో నిలిచిపోతుందని పర్యావరణ సంరక్షణ గతవిధి వ్యవస్థాపకులు భోగ విష్ణుమూర్తి అన్నారు. ఆదివారం చంద్రయాన్ జైత్రయాత్ర–వృక్షాబందన్–రక్షాబంధన్ పేరిట సైకిల్ ర్యాలీ వీబీఆర్ గార్డెన్స్ నుండి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ హయాంలో ఇస్రో ఘననీయమైన చరిత్ర సృష్టించిందన్నారు.

మల్కాజిగిరిలో...

హ్యాండ్సమ్ స్కూల్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ ఆనంద్ బాగ్ కమ్యూనిటీహాల్ వద్ద సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు



గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిన జోషి విద్యానికేతన్ విద్యార్థులు

ఉప్పల్: టైక్వాండో మార్షల్ ఆర్ట్స్‌లో జోషి విద్యానికేతన్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని ఒకే నిమిషంలో 250 పంచ్‌లు కొట్టి గిన్నిస్ రికార్డును సాధించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, హబ్సిగూడ కార్పొరేటర్ చేతన హరీశ్‌తో కలిసి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ జగదీష్ జోషి, కెడిఆర్ టైక్వాండో అసోసియేషన్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానాల్లో తెలంగాణ ఫస్ట్



అవయవదానం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గురుప్రకాష్ తదితరులు

కుషాయిగూడ: అవయవదానాల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అవయవదాన అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గురుప్రకాష్ అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, ఈసీనగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ భవనంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అవయవదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గత ఏడాది దేశవ్యాప్తంగా 2200 మంది అవయవదానాలు చేయగా అందులో తెలంగాణ రాష్టానికి చెందిన 550 మంది అత్యధికంగా అవయవదానాలు చేశారని పేర్కొన్నారు. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి అవార్డును అందజేసినట్లు తెలిపారు. అవయవదానం చేయడమంటే రెండోసారి జీవించడమేనన్నారు. ఈసీనగర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సి.హెచ్. వరప్రసాద్, కార్యదర్శి సత్తిరెడ్డి, సమ్మయ్య, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల అభ్యున్నతికి పోరాడే పార్టీ కాంగ్రెస్



నియామక పత్రాలు అందజేస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి: మైనారిటీల అభ్యున్నతి కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎండీ అబ్దుల్ మఖ్సూద్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ అష్రఫ్ అలీలను నియమిస్తూ మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్ ఖలీల్ నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన మైనారిటీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.